విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 17, సెప్టెంబర్ 2024

శిథిలావస్థకు చేరుకున్న తుంగభద్ర గేట్లు మార్చాలి

- జిల్లాలో అన్ని చెరువులకు నీరందించాలి
- హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీ పనులు చేపట్టాలి
- ఈ నెల 19న అనంతపురంలో జరిగే ఐఏబీ సమావేశంలో చర్చించండి
- సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర-ఉరవకొండ : శిథిలావస్థకు చేరుకున్న 33 తుంగభద్ర డ్యామ్ గేట్లన్నీ మార్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్ని చెరువులకు నీరందించాలని, హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీ కాలువ పనులు చేపట్టాలన్నారు. ఈ నెల 19న అనంతపురంలో జరిగే సాగునీటి సలహా మండలి సమావేశంలో చర్చించి, నిర్ణయాలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తెలిపారు. తుంగభద్ర డ్యామ్‌కు సంబంధించిన గేట్లను మార్చాలని సీడబ్ల్యూసీ మాజీ చైర్మన్ ఏకే బజాజ్ నేతృత్వంలోని కమిటీ ఇదే విషయాన్ని బోర్డుకు స్పష్టం చేసిందని ఈ సందర్భంగా తెలిపారు. ఏ డ్యామ్‌కు సంబంధించిన గేట్లయినా 45 ఏళ్ళు మాత్రమే సమర్థంగా పని చేస్తాయని, తుంగభద్ర డ్యామ్ గేట్లు 70 ఏళ్లుగా పని చేస్తున్నాయని, తుప్పు పట్టినప్పుడు దాన్ని తొలగించి రంగులు వేస్తూ ఉండడం వల్ల వాటి సామర్థ్యం తగ్గి, బలహీనంగా మారాయన్నారు. దీంతో గత నెల 10న డ్యామ్ 19వ గేటు కొట్టుకుపోయిందని తేల్చి చెప్పారని వివరించారు. డ్యామ్ భద్రత దృష్ట్యా 33 గేట్లను మార్చి వాటి స్థానంలో కొత్త గేట్లు అమర్చాలన్నారు. ఇందుకు సంబంధించిన సమగ్ర నివేదికను ఇప్పటికే నేషనల్ డ్యామ్ సేఫ్టీ కమిటీ సీడబ్ల్యూసీకి, ఏకే బజాజ్ అందించిందని తెలిపారు. కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో స్టాప్ లాగ్ గేటు ఏర్పాటు చేయడానికి రూ.5 కోట్లకు పైగా బోర్డు ఖర్చు పెట్టిందని, ఒక్క గేటు ఏర్పాటుకు రూ.8 కోట్లకు పైగా వ్యయం అవుతుందని, 33 గేట్లు ఏర్పాటు చేయాలంటే రూ.264 కోట్లకు పైగా వ్యయం అవుతుందని నిపుణులు అంచనా వేసినట్లు వెల్లడించారు. గేటు ఎత్తడానికి, దించడానికి వీలుగా హైడ్రాలిక్ హాయిస్ట్ వంటి అధునాతన వ్యవస్థను ఏర్పాటు చేయాలంటే అదనంగా మరో వంద కోట్ల రూపాయల వరకు వ్యయం అవుతుందని లెక్కలు వేస్తున్నారని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలు నీటి కేటాయింపులు,

ఆయకట్టు ఆధారంగా దామాషా పద్ధతులలో భరించాల్సి ఉంటుందన్నారు. తుంగభద్ర బోర్డుకు స్పష్టం చేసిన ఏకే బజాజ్ కమిటీ నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వచ్చి తుంగభద్ర డ్యాం 33 గేట్లను మార్చి వాటి స్థానములో కొత్త గేట్లు అమర్చాలని ఆయన డిమాండ్ చేస్తుందన్నారు. వర్షాల వరదల కారణంగా తుంగభద్ర డ్యామ్ 19వ గేటు కొట్టుకుపోవడానికి చైన్ లింకు ప్రధాన కారణం ఈ తరుణంలో కన్నయ్య నాయుడు, నేతృత్వంలో ఇంజనీర్లు, సిబ్బంది ప్రాణాలు తెగించి చేసిన కృషి వల్ల స్టాప్‌లాగా ఏర్పాటు చేయడం ద్వారా 70 టీఎంసీల నీరు నిల్వ ఉంచడం జరిగిందిని, తుంగభద్ర డ్యామ్‌లో పుష్కలంగా నీరు ఉండడం వల్ల రైతులలో ఆశలు చిగురించాయన్నారు. హెచ్ఎల్‌సీ ఆధునీకరణ పనులు పూర్తి చేస్తే 2600 క్యూసెక్కులు ఉన్న కాలువ సామర్థ్యాన్ని 4200 క్యూసెక్కులకు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోని అన్ని చెరువులను నింపడానికి చర్యలు చేపట్టడం ద్వారా హెచ్ఎల్‌సీ ఆయకట్టుతోపాటు అన్ని చెరువుల కింద రైతులు పంటలు పండించుకోవడానికి అవకాశం కల్పించాలన్నారు. హంద్రీ నీవా సామర్థ్యంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని, హంద్రీ నీవా నీరు పొలాలకు చేరాలంటే పిల్ల కాలువలు తవ్వాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వం 5 వేల క్యూసెక్కుల నుండి 10 వేలు క్యూసెక్కులకు పెంచుతామని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. కాలువ వెడల్పు పెంచి లైనింగ్ వేయాలని, కాలువ సామర్థ్యాన్ని 6300 క్యూసెక్కులకు పెంచాలన్నారు. టీడీపీ ప్రభుత్వం నిర్ణయించిన విధంగా 3.45 లక్షల ఎకరాలకు తాగు, సాగునీరు ఇచ్చే హంద్రీనీవా పథకాన్ని పూర్తిస్థాయిలో అమలువరచి జిల్లాలోని ప్రతి ఆయుకట్టుకు నీరు ఇవ్వాలిని, సాగు, తాగునీరు అవసరాలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 19న జరిగే సాగునీటి సలహా మండలి సమావేశం తూతూ మంత్రంగా కాకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు పారదర్శకంగా చర్చలు జరిపి, నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఉరవకొండ తాలూకా సీపీఐ కార్యదర్శి మల్లికార్జున, వజ్రకరూరు కార్యదర్శి సుల్తాన్, కూడేరు మండల కార్యదర్శి నారాయణమ్మ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్, జిల్లా సమితి సభ్యులు మున్నా, గన్నే మల్లేష్, తిప్పయ్య, మల రాముడు, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పోరాటాలకు సిద్ధం కావాలి :ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం వర్గాలు చెబుతూ, వారి ప్రగతికి నిరంతరం కృషి చేస్తూ ఉంటామని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణయ్య, కుళాయి స్వామిలు అన్నారు. సోమవారం నగరంలో ఏఐఎస్ఎఫ్ సమితి సమావేశం నగర అధ్యక్షులు మంజునాథ్ అధ్యక్షతన నగర నిర్మాణ మహాసభలు నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నగరంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాన్ని బలోపేతం చేయడానికి విద్యార్థి నాయకులకు కృషి చేయాలని అన్నారు. ఎన్నికల్లో హామీలల్లో భాగంగా జీవో నెంబర్ 77ను తక్షణమే రద్దుచేసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరారు. నూతన రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజు నియంత్ర చట్టాన్ని అమలు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యా సంస్థ ల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధ నేతర పోస్టులు భర్తీ, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సమస్యలు పరిష్కారం మార్గాలను చూపాలన్నారు. నగర అధ్యక్షులుగా మంజునాథ్ ఉపాధ్య క్షులుగా రాధా, జ్యోతి, హరికృష్ణ, నగర ప్రధాన కార్యదర్శిగా ఉమా మహేష్, నగర ఉపాధ్యక్షులుగా తారక్, సమీర్, నగర కోశాధికారిగా నానితోపాటు 19 మంది కార్యవర్గ సభ్యులు, 37 మంది కౌన్సిల్ సభ్యులతో నూతన కౌన్సిల్‌ని ఎన్నుకున్నారు.

పట్టణ ప్రాంతంలో పేదోడి ఆకలి తీర్చడమే లక్ష్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: వైసీపీ ప్రభుత్వంలో నగరంలో మూసివేసిన అన్నా క్యాంటీన్లను మళ్లీ తెరవబోతున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ నెల 18న మూడు అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తామని ఆయన వివరించారు. ఓల్డ్ టౌన్‌లోని గుత్తి రోడ్డులో ఒకటి, రైల్వే స్టేషన్, బళ్లారి బైపాస్ క్యాంటీన్ లను ప్రారంభిస్తామని చెప్పారు. ఇప్పటికే క్యాంటీన్‌లకు సంబంధించిన అన్ని పనులు పూర్తయినట్లు తెలిపారు. పట్టణ ప్రాంతంలో ఉన్న పేదవాడి ఆకలి తీర్చడమే అన్నా క్యాంటీన్ ఉద్దేశమని తెలిపారు. నగరానికి గ్రామీణ ప్రాంతాల నుంచి చాలా మంది కూలీలు వస్తుంటారని, ఎక్కువమంది ఆకలితో ఇబ్బంది పడుతుంటారని, ఇలాంటి పరిస్థితుల్లో రూ.5కే వారికి నాణ్యమైన భోజనం అందించాలన్న ఉద్దేశంతో ఈ క్యాంటీన్లను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించారన్నారు. రానున్న రోజుల్లో అవసరం ఉన్న చోట క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

పిచ్చి మొక్కలతో అంగన్‌వాడీ సెంటర్లు

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామం అంగనవాడీ-1, 2 కేంద్రాల్లో విపరీతమైన గడ్డి, కంప చెట్లు, పిచ్చి మొక్కలు పెరిగాయి. ఈ అంగనవాడీ సెంటర్లకు వచ్చే పిల్లలు మూడు నుండి నాలుగేళ్లలోపు ఉన్నవారే. ఈ సెంటర్లకు పిల్లలను పంపించాలంటే భయాందోళనకు గురవుతు న్నామని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సెంటర్ల చుట్టూ పిచ్చి మొక్కలు ఉండడం వల్ల విష పురుగులు, తేళ్లు, పాముల లాంటివి ఉంటాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఈ అంగన్‌వాడీ సెంటర్లు ఇలాగే ఉంటే భవిష్యత్తులో మరుగున పడే అవకాశం ఉందని, మండల అధికారులు వెంటనే స్పందించి తమ పిల్లలకు రక్షణ కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కామ్రేడ్ సీతారాం ఏచూరికి నివాళి

విశాలాంధ్ర-గుత్తి / గుంతకల్లు: సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలతో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బి.గోవింద్, నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి.మహేష్, పట్టణ కార్యదర్శి ఎస్.గోపీనాథ్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, రాష్ట్ర సమితి సభ్యులు కె.మురళీ కృష్ణ తదితరులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సీపీఐ కార్యాలయం నందు నిర్వహించారు. విద్యార్థి దశ నుండే కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితుడై, ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా చివరి శ్వాస వరకు ఆ ఆశయసాధన కోసం పోరాడారు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కమిటీ సభ్యులు సురేశ్, ఈశ్వరయ్య, బీసీ కుల్లాయప్ప, చిదంబరం, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్ర మంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కూడేరు: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే వై.సత్య కుమార్ యాదవ్ జన్మదినం సందర్భంగా అనంతపురం నగరంలో ప్రభుత్వ హాస్పిటల్ నందు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, అనంతపురం అసెంబ్లీ కన్వీనర్ గొంది అశోక్, జిల్లా కార్యదర్శి మల్లిక, శాంత కుమార్, శివ, కాటమయ్య, ఆశావాది రవికుమార్, రఫీ తదితరలు పాల్గొన్నారు.

జిల్లాకు క్యాన్సర్ ఆసుపత్రి మంజూరు చేయండి

విశాలాంధ్ర-రాప్తాడు: ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇటీవల క్యాన్సర్ బాధితులు ఎక్కువగా కనిపిస్తున్నారని, వారికి ప్రత్యేకంగా క్యాన్సర్ ఆసుపత్రిని కేటాయించాలని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్‌ను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కోరారు. అనంతపురం రూరల్ మండలం పాపంపేట వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సన్ రే ఎస్వీఆర్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో మంత్రి సత్యకుమార్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. అనంతరం మంత్రి సత్య కుమార్ జన్మదిన వేడుకల్లో సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రజల అనారోగ్యం దృష్ట్యా ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేటు ఆసుపత్రుల సేవలు అవసరమని, ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యం వ్యాపార కోణంలో కాకుండా ప్రజలకు సేవ భావంతో ఉండాలని సూచించారు. క్యాన్సర్ బాధితుల మెరు గైన వైద్యం కోసం జిల్లాకు ప్రత్యేకంగా క్యాన్సర్ ఆసు పత్రిని కేటాయించాలని కోరారు. చిన్న పిల్లలకు మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు.

భూతాపంతో ఓజోన్ పొర పెరుగుదల

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ: భూతాపంతో ఓజోన్ పొర పెరుగుదలకు దారితీస్తూ ఉందని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల అడ్వైసర్ ఆర్ అండ్ డీ డాక్టర్ తులసీరామ్ నాయుడు అన్నారు. సోమవారం కళాశాలలో ప్రపంచ ఓజోన్ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓజోన్ సంరక్షించేందుకు కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి పాటుపడాలని విద్యార్థులకు సూచించారు. భూతాపం పెరిగినా, వానలు కురవకపోయినా, అడవులు తగ్గిపోయినా, కాలుష్యం ఎక్కువైనా ఇలాంటి అనర్థాలన్నీ ఓజోన్ పొరను దెబ్బతీసేవే నని ఆయన అన్నారు. పంట పొలాలలో చల్లుతున్న ఎరువులు, క్రిమి సంహారాలు, ఫ్రిజ్‌లు, కార్లపై వేస్తున్న కలర్స్, క్లోరో ఫ్లోరో కార్బన్ల వంటి వాటి వాడకాన్ని ఆపేయాలని 1987లోనే నిర్ణయం తీసుకున్నా ఇప్పటికీ అది అమలవ్వట్లేదన్నారు. ఫలితంగా ఓజోన్ పొర దెబ్బతింటూనే ఉందన్నారు. కార్యక్రమంలో కెమిస్ట్రీ విభాగాధిపతి రంజిత్ భాస్కరన్, ఫస్ట్ ఇయర్ కోఆర్డినేటర్ డాక్టర్ చంద్ర మోహన్త, డాక్టర్ రష్మీ రాయ్ పాల్గొన్నారు.

ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని కోన రోడ్ సమీపంలో ఉన్న స్టార్ హాస్పిటల్‌లో హాస్పిటల్ యాజ మాన్యం నాగేంద్ర, దాదు బాషల ఆధ్వర్యంలో అనంతపురం మార్క్ సూపర్ స్పెషాలిటీ గుండె ఆసుపత్రి వారి సహకారంతో సోమవారం నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని స్టార్ హాస్పిటల్ డాక్టర్ రాజ రాజేశ్వరి రెడ్డీ తెలిపారు. ఈ వైద్య శిబిరానికి వచ్చిన వారికి కార్డియా లజిస్ట్ డాక్టర్ నాగరాజు, గుండె పరీక్షలు 2డీ, ఈసీజీ తదితర పరీక్షలు చేసి, సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఆసుపత్రి సిబ్బంది క్యాంప్ మేనేజర్ బాబు రావు ,2డి ఎకో టెక్నీషియన్ నేత్ర, ఓ.పి.డి స్టాఫ్ భాగ్యలక్ష్మి, దుర్గ, రాజీ, స్టార్ హాస్పిటల్ సిబ్బంది విజయ లక్ష్మి, లలితా తదితరులు పాల్గొన్నారు.

బాలింతలు, రోగులకు బ్రెడ్లు పంపిణీ

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో సోమవారం కౌన్సిలర్ రేష్మ ప్రవీణ్, అడ్వకేట్ హనీఫ్‌ల ఆధ్వ ర్యంలో బాలింతలు, రోగు లకు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాడిపత్రి పట్టణ, ప్రజలందరికి మీలాద్-ఉన్-నబి శుభాకాంక్షలు చెప్పారు. మీలాదున్ నబీ సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్‌లో బాలింతలు, రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశామన్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని 30 వార్డ్, భగత్ సింగ్ నగర్లో ఉన్న ఆనంద నిలయం హాస్టళ్లల్లో సోమవారం వార్డు కౌన్సిలర్ మల్లికార్జున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి దాన్ని సంరక్షించి, రాబోయే తరాల వారికి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు నందివ్వాలన్నారు.

నులి పురుగులను నిర్మూలించాలి

విశాలాంధ్ర-అనంతపురం: జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులి పురుగులను నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం సెప్టెంబర్ నెల 17వ తేదీన నిర్వహించాలని, జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం రోజులలో డీ-వార్మింగ్ చేయబడని పిల్లలకు ఈ నెల 25వ తేదీలో జరిగే మాప్ -అప్ రోజులో అల్బెండజోల్ 400 మిల్లి గ్రాముల మాత్రను వేయాలన్నారు. పిల్లలు, కిషోర్ బాలల కడుపులో నులి పురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం, రక్తహీనత వల్ల నీరసంగా ఉంటారని, శారీరక మానసిక ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారన్నారు. జిల్లాలోని 1197 ప్రాథమిక పాఠశాలలు, 189 ప్రభుత్వ యూపీ స్కూల్స్, 358 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, 25 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో, 2,302 అంగన్వాడి కేంద్రాల్లో, ప్రైవేట్ ప్రాథమిక, యూపీ, ఉన్నత పాఠశాలల్లో, జూనియర్ కళాశాలలు, ఐటీఐ, పాలిటెక్నిక్, ఒకేషనల్ నర్సింగ్ కళాశాలల్లో, డిగ్రీ కళాశాలల్లోని 6,08,529 మంది విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయాలన్నారు.

నీటి శౌర్యం యధాతతం

- నిద్ర మత్తులో ఇరిగేషన్ శాఖ
- యధా రాజా తథా ప్రజా
- ఎవరేమైతే మాకేమి రోడ్డు పనులు మాకు జరగాలి

విశాలాంధ్ర-శింగనమల: రంగరాయల చెరువు నుండి ఎస్ఆర్సీ సంస్థ అమరావతి సిక్స్ వే లైన్ రోడ్డు కాంట్రాక్ట్ చేస్తున్నారు. శింగనమల చెరువు నీటిని రోడ్డుకు అక్రమంగా వాడుకుంటున్నారని, అటు రైతులు, ఇటు మత్స్యకారులు నీటిని రోడ్డుకు ట్యాంకర్ల ద్వారా వాడుకొని తమకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారని మధ్యకారు రైతులు వాపోతున్నారు. టీడీపీ నాయకులు రైతులు మత్స్యకారులు నీటిని అక్రమంగా తోలకూడదని అడ్డుకున్నా బేఖాతరు చేస్తూ ఎస్ ఆర్సీ కంపెనీ శింగనమల చెరువు నుండి నీటిని ట్యాంకర్లతో రోడ్డుకు యథాతథంగా తోలుకుంటున్నారు. అంతా మా ఇష్టం ఎవరేమైపోతే మాకేమి? మా కాంట్రాక్ట్ పనులు సక్రమంగా జరగాలి అంటూ, యధావిధిగాచెరువు నీటిని ఎస్ఆర్సి సంస్థ వాడుకుంటున్నారు. గతంలో నిరసన చేపట్టిన వారు నేడు కనిపించకపోవడంతో ఆయకట్టు రైతులు, మత్స్యకారులు, పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. నిజంగానే నీటి చౌర్యా న్ని అడ్డుకోవడానికి వచ్చారా.. లేకపోతే సోషల్ మీడియాలో కనిపించడానికి వచ్చారనే విమర్శలు వస్తున్నాయి. ఎస్ఆర్సీ సంస్థ నుండి అధికారులకు ముడుపులు అందాయా, అందకపోయింటే చెరువు నీరు ఇంత చౌర్యం చేస్తుంటే, అధికారులు ఆపలేకపోతున్నారా.. అని పలు అనుమానాలు గుప్పుమంటున్నాయి. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ జేబులు నింపుకొని నిద్రమత్తులోకి జారుకుందా? మరి ఎందుకు నిలుపుదల చేయలేకపోతున్నారని రైతుల మధ్యకార్లు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకొని శింగ నమల చెరువు నుండి అక్రమ నీటిని ఎస్ఆర్సీ సంస్థ రోడ్డుపాలు చేయకుండా చూడవలసిన అవసరం ఉందని రైతులు, మత్స్యకారులు కోరుతున్నారు.

శశికళకు ఆచార్యదేవోభవ జాతీయ పురస్కారం

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ: సమాజంలో ఎదుర్కొంటున్న ఎన్నో రుగ్మతలకు పరిష్కార మార్గాలను చూపుతూ ప్రజల మన్నులను పొందిన ఆత్మకూరు మండలం గొరిదిండ్ల గ్రామంలోని ఎస్టీటీ ఎంపీపీఎస్ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఎం.శశికళకు వచ్చింది. భారతరత్న డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ 137వ జయంతిని పురష్కరించుకుని, యువతేజం ట్రస్ట్ కలాం విజన్ ఆచార్యదేవోభవ పురస్కారాన్ని జి. సుబ్రమణ్యశర్మ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్నాటక తమిళనాడు 137 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రంలో కుప్పం ద్రవిడ యూనివర్శిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రత్నయ్య, ఎస్వీ ఉమెన్స్ డిగ్రీ కాలేజీ, పీజీ కళాశాల హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డా.శిరీష్ నారాయణ స్వామి, యువతేజం ట్రస్ట్, కలాం విజన్ ఫౌండర్ ఛైర్మన్ డా.కరిముల్లాలు పాల్గొన్నారు.

// సంక్షిప్త సమాచారం //

నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న సంఘం

విశాలాంధ్ర-ఉరవకొండ: పట్టణంలోని డ్రైవర్స్ కాలనీకి చెందిన వీరశైవ కులానికి చెందిన బసవరాజు స్వామి అనే నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవడానికి వీరశైవ సమాజం తరపున సంఘం నాయకులు ముందుకు వచ్చారు. బసవరాజు స్వామి కుటుంబం ఉండడానికి కనీసం ఇల్లు లేకపోగా ఉన్న పూరి గుడిసే శిథిలావస్థకు చేరుకుంది. నిరుపేద కుటుంబం పడుతున్న కష్టాలను చూసి గుడిసే నిర్మాణానికి పట్టణానికి చెందిన చంద్రిక మెడికల్ స్టోర్ నిర్వాహకులు మల్లికార్జున రూ.8 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కుటుంబ సభ్యులను ఆదుకోవడానికి వీరశైవ సమాజం తరఫున కుల సంఘం నాయకులు ఎవరైనా ఆర్థిక సహాయ అందించ వచ్చని, 9848778090 నెంబర్‌కు ఫోన్ పే చేయాలని సంఘం సభ్యులు నిరంజన్ గౌడ్, చంద్ర విజ్ఞప్తి చేశారు.

రక్తదానంతోనే ప్రాణదానం

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని పుట్లూరు రోడ్డు దూదేకుల సేవా సంఘం కార్యాలయం వద్ద సోమవారం మిలాద్ నబీ పండుగ సందర్భంగా దూదేకుల సేవా సంఘం అధ్యక్షుడు పెయింటర్ బాష అధ్వర్యంలో సేవ హెల్త్, ఎడ్యుకేషన్ రక్త సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా దూదేకుల సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావనపల్లి కటాలప్ప, పట్టణ సీఐ సాయి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ సాయి ప్రసాద్ మాట్లాడుతూ ఎంతోమందికి రక్తం దొరకక ఇబ్బందులు పడుతూ ఉన్నారని, అలాంటి వారికి రక్తదాన శిబిరాలు ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. దూదేకుల సేవా సంఘం సెక్రటరీ కడియాల పెద్ద హాజీ, ట్రెజరర్ డీకే హుసేన్, సభ్యులు సూర్య స్కూల్ బాబయ్య, పద్మావాణి స్కూల్ నాగ పేరయ్య, నేతాజీ స్కూల్ దస్తగిరి, ప్లాట్ల బిజినెస్ అబ్దుల్, రహమాన్, డోంగ్రీ గఫూర్ పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

విశాలాంధ్ర-ఉరవకొండ: వజ్రకరూరు మండలానికి చెందిన సామాజిక సేవా కార్యకర్తలు బెంజిమెన్, ఎంపీ మల్లికార్జునకు ఈ నెల 14న బెంగళూరులో సోమల రాజు ఫౌండేషన్ నిర్వాహకులు అంబేద్కర్, సేవా రత్న అవార్డులను ప్రధానం చేశారు. ఇరువురి సామాజిక కార్యకర్తలను సోమవారం ఉరవకొండలో గాంధీ హరిజన హాస్టల్ కమిటీ ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ గత 35 ఏళ్లుగా అంటరానితనం, కులవివక్షత, దళితుల హక్కుల కోసం పోరాటాలు నిర్వహించడమే కాకుండా అంబేద్కర్ ఆశలను ముందుకు తీసుకెళ్తూ సామాజిక సేవ కార్యక్రమాలను అవార్డు గ్రహీతలు నిర్వహించారన్నారు. హాస్టల్ కమిటీ అధ్యక్షురాలు రామాంజనమ్మ, కమిటీ సభ్యులు పాల్తూరు ఆనంద్ రాజు, చాబాల గ్రామ సర్పంచ్ జగదీష్, సీపీఐ(ఎం) నాయకులు విరుపాక్షి, తిప్పేస్వామి, వీరితో పాటు పెద్ద సంఖ్యలో ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పర్యాటక అవార్డులకు దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర-అనంతపురం: పర్యాటక రంగం పురోగతిని పురిగొల్పడంలో ప్రతిభ కనబర్చిన వారికి రాష్ట్ర ప్రభుత్వం 2023-24 సంవత్సరానికి పర్యాటక అవార్డులను అందజేయనున్నది. ఈ నెల 27న అవార్డులు అందజేసేందుకు వీలుగా అవార్డులు పొందడానికి అర్హులైన పర్యాటక సంబధిత రంగాల నుంచి దర ఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పర్యాటక అధికారి కమతం జయ కుమార్ బాబు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏటా మాదిరిగానే మొత్తం 38 విభాగాల నుండి 41 అవార్డులకు దరఖాస్తులు సమర్పించ వచ్చన్నారు.

స్వర్ణకారులకు నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర- తాడిపత్రి: పట్టణంలోని స్వర్ణకారుల సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద సోమవారం స్వర్ణకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో మిలాద్ నబీ పండుగ సందర్భంగా స్వర్ణకారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ మిలాద్ నబి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ సంతోషంగా పండగ జరుపుకోవాలన్నారు. స్వర్ణకారుల సేవా సంఘం తాజ్ గోల్డ్ షాపు యజమాని తాజుద్దీన్, ఉపాధ్యక్షులు రవి ఆచారి, బషీర్ భాష సెక్రటరీ సలీం బాష జాయింట్ సెక్రెటరీ దాదా ఖలందర్, ఇస్మాయిల్ ట్రెజరర్ ఖాజా, షబ్బీర్, అగస్త్రీ ఆచారి, మక్బులు బాష, నజీర్ హుస్సేన్, పీరా, ఇలాఖత్, ఖాదర్ పాల్గొన్నారు.

నెలాఖరుకు ఈ క్రాఫ్ బుకింగ్ గడువు పెంచండి

విశాలాంధ్ర-ఆత్మకూరు: ప్రభుత్వం ఖరీఫ్ 2024 ఈ పంట తేదీ గడువును ఈ నెల 23 వరకు పెంచినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. మండల వ్యాప్తంగా అనేక మంది రైతులు బుకింగ్ కోసం కోసం ఎదురు చూస్తున్నారని, పెంచిన గడువు సరిపోదని ఈ నెలాఖరు వరకు గడువు పెంచాలని రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ సమస్యను మండల స్థాయి, జిల్లాస్థాయి అధికారులకు తెలియజేసి సమస్యను ప్రభుత్వానికి తెలియ చేయాలని, ఈ నెల చివరి వరకు ఈ క్రాఫ్ బుకింగ్ ఈ కేవైసీ చేయించుకోవడానికి గడువు ఇవ్వాలని ఆయన కోరారు.

మరిన్ని వార్తలు E-PAPERలో...

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 17, సెప్టెంబర్ 2024

జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తాం

- ఘనంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా మొదటి మహాసభ
- జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులు
- జర్నలిస్టులు ప్రజల పక్షాన పోరాడాలి
- ఆరోగ్య వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్
- బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖా మంత్రి సవిత

విశాలాంధ్ర బ్యూరో - శ్రీ సత్యసాయి : జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తామని రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి సవితలు సంయుక్తంగా వెల్లడించారు. సోమవారం జిల్లాలోని పుట్టపర్తి ఆరామం ఫంక్షన్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో జిల్లా మహాసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి సవిత, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, ఎంపీ పార్థసారథి, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తదితరులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల పక్షాన పోరాడాలని తెలిపారు. ప్రజాస్వామ్య వస్థలో పత్రిక రంగాన్ని నాలుగో స్థంభంగా గుర్తించడం జరిగిందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు త్వరలో అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, డైరెక్టర్‌తో, ఆరోగ్యశ్రీ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 12 వేల మంది జర్నలిస్టులో ఉన్నారని, వారికి, కుటుంబ సభ్యులకి అందరికీ హెల్త్ కార్డులు పంపిణీకి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించారు. పత్రికా రంగం జవాబు దారి తనంతో ఉండాలని తెలిపారు. ప్రతి కూల వార్తలు రాసేటప్పుడు ఆలోచించి రాయాలని, లేనిపోని వార్తలు రాసి ప్రజలను అయోమయానికి గురి చేయకూడదన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జన్మదినోత్సవం సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు. అనంతరం బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖా మంత్రి సవిత మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి వ్యక్తికి అందేలా జర్నలిస్టులు ప్రచారం చేయాలని, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని తెలియజేయడం తోపాటు పాలనలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని ప్రభుత్వానికి తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. గత ప్రభుత్వంలో పలుచోట్ల జర్నలిస్టులపై జరిగిన దాడులు బాధాకరమని, జర్నలిస్టులకు అన్ని విధాల రక్షణ కల్పించే బాధ్యత తీసుకుం టామన్నారు. జర్నలిస్టుల వెల్ఫేర్ ఫండ్ కోసం రూ.100,116 మంత్రి సవిత ప్రకటించింది. గత నెల కిందట టీవీ5 కెమెరా మ్యాన్ చంద్ర శేఖర్ హార్ట్ స్ట్రోక్‌తో మృతి చెందగా, ఆ కుటుంబాన్నీ ఆదుకుంటామని, ఆ కుటుంబానికి లక్ష రూపాయలు అందచేస్తానని తెలిపారు. జర్నలిస్టులు సమాజానికి వెయ్యి మందితో సమానమని, తన గెలుపులో వారు కీలక పాత్ర పోషించారని మంత్రి సవిత గుర్తు చేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రణాళికలు రూపొందించేందుకు తమవంతు కృషి చేస్తానని సవితమ్మ హామీ ఇచ్చారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అందించేలా ప్రయత్నిస్తామన్నారు. మంత్రులు క్యాలెండర్లను ఆవిష్కరించారు. యూనియన్ ప్రతినిధులు, జర్నలిస్టులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం : ఆరోగ్య శాఖ మంత్రి

విశాలాంధ్ర-ధర్మవరం: నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఎదురుగా ఎన్డీఏ పార్టీ కార్యాలయమును వారు రిబ్బన్ కట్ చేసి సోమవారం ప్రారంభించారు. అనంతరం మంత్రి జన్మదిన వేడుకలు ఎన్డీఏ కూటమిలో బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు వైభవంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ తన జన్మదిన వేడుకలకు ఇంత సంబరంగా జరపడం అదృష్టంగా భావిస్తానని మంత్రి తెలిపారు. అనంతరం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, బీజేపీ కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు, నాయకులు షాకే ఓబులేష్, జింక చంద్రశేఖర్ అంబటి సతీష్, జాతీయ చేనేత నాయకురాళ్లు సంకారపు జయ శ్రీ, గిరిరాజు రవి, జింక రామాంజనేయులు మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి జన్మదినం సందర్భంగా రక్త శిబిరంను ఏర్పాటు చేశారు.

విద్యుదాఘాతంతో 8 గొర్రెలు మృతి

విశాలాంధ్ర-గుడిబండ: మండలం పరిధిలోని ఎంఎస్ తాండ గ్రామంలోని దైవలి బాయికి చెందిన 8 గొర్రెలు, ఒక మేక విద్యుదాఘాతంతో మృతి చెందాయి. బాధితురాలు తెలిపిన వివరాల మేరకు.. జీవనోపాధి కోసం పొదుపు సంఘంలో అప్పుగా తీసుకొని పెట్టుబడి పెట్టి గొర్రెలు, మేకలు పెంచుకుంటూ జీవన సాగిస్తూ ఉపాధి కల్పించుకుంటున్నామన్నారు. సోమవారం తెల్లవారుజామున విద్యుదాఘాతంతో గొర్రెలు, మేకలు మృతి చెందాయని, దాదాపు రూ.1.50 లక్షల వరకు నష్టం కలిగిందని ఆమె లబోదిబో మన్నారు. తనను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

వరద బాధితులకు సహకరించండి : సీపీఐ

విశాలాంధ్ర-కదిరి: విజయవాడ వరద బాధితులకు సహాయ సహకారాలు అందించాలని జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి వేమ య్య యాదవ్ కోరారు. పట్టణంలో సీపీఐ, ఏఐ టీయూసీ నాయకుల ఆధ్వర్యంలో బిక్షాటన చేశారు. వరదలతో నష్టపోయిన బాధితులకు సహాయం అందించడం కోసం సీపీఐ, ఏఐ టీయూసీ పట్టణ సమితుల ఆధ్వర్యంలో పట్టణంలోని వేమారెడ్డి కూడలి అంబేద్కర్ కూడలి మీదుగా ర్యాలీ నిర్వహించి, భిక్షాటన కార్యక్రమం చేపట్టారు. బిక్షాటన కార్యక్రమంలో వచ్చిన మొత్తాన్ని విజయవాడ వరద బాధితుల సహాయార్థం అందజేస్తున్నట్లు వారు తెలిపారు. కార్య క్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ఎస్కే లియాఖత్ అలీ, ఏఐటీయూసీ అధ్యక్షులు మధు నాయక్, మహిళా నాయకురాళ్లు కళావతి, భవాని, హరిత, శోభ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు రూ.2 లక్షల విరాళం

విశాలాంధ్ర-ధర్మవరం: ఇటీవల కొన్ని రోజుల కిందట విజయవాడలో తీవ్ర దశలో వరదలు వచ్చి విజయవాడ వాసులను ఎన్నో ఇబ్బందులకు గురి చేసింది. రాష్ట్రంలోని పలువురు ప్రముఖులు, వ్యాపారస్తులు, ప్రజలు తమదైన శైలిలో రాష్ట్ర ప్రభుత్వానికి చేయూతనిస్తున్నారు. ఇందులో భాగంగానే జాతీయ చేనేత నాయకురాలు సంకారపు జయశ్రీ, భర్త రిటైర్డ్ జిల్లా అంధత్వ నివారణ అధికారి నరసింహులు దంపతులు ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు రూ.2 లక్షలు విలువ చేసే చెక్కును అందజేశారు. అనంతరం దంపతులు మాట్లాడుతూ గ్రీన్‌కో అండ్ కంపెనీ ద్వారా ఇటీవలే రూ.5 కోట్లు విలువచేసే చెక్కును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అందజేయడం జరిగిందని తెలిపారు.

నిరుపేదలకు దూరమైన 108 వాహనం

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని గ్రామాల ప్రజలు అత్యవసర సేవల కోసం 108 వాహనం అందుబాటులో లేక ప్రైవేట్ వాహనాలకు డబ్బులు చెల్లించలేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడాల్సిన 108 వాహనం మూలన పడింది. 108 వాహనాన్ని పట్టించుకునే ఆరోగ్య సిబ్బంది కరువయ్యారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు చొరవ తీసుకొని 108 వాహనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు.

వరద బాధితులకు విద్యార్థుల విరాళం

విశాలాంధ్ర- ధర్మవరం: వరద కారణంగా విజయవాడ ప్రజలు అష్ట కష్టాలు పడుతూ ఎన్నో ఇబ్బం దులకు గురవుతున్నారు. ఈ సందర్భంగా ప్రభు త్వం తమవంతుగా సహా య సహకారాలను అంది స్తోంది. ఇందులో భాగంగానే పట్టణంలోని శ్రీ సత్య కృప మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు విజయవాడ వరద బాధితుల కొరకు విద్యార్థులు అందరూ కలిసి రూ.50 వేలను ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు కరెస్పాండెంట్ ఆధ్వర్యంలో అధ్యాప కులు, విద్యార్థులు చెక్కును అందజేశారు. డోలా పెద్దిరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

కాలు విరిగిన వ్యక్తికి ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని కొడగార్లగుట్ట గ్రామానికి చెందిన ప్రభాకర్ ఆదివారం ఇల్లు కట్టడానికి పని చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కిందపడి కాలు విరిగింది. వెంటనే చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హిందూపురం బాలాజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న జనసేన నాయకులు నాగేంద్ర బాధితుడిని పరామర్శించి, నాగేంద్ర తన వంతు సాయంగా రూ.5 వేల ఆర్థిక సహాయం అందించి, మనో ధైర్యాన్ని కలిగించాడు.

భక్తి శ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ వేడుకలు

విశాలాంధ్ర-కదిరి: విశ్వమానవాళికి అల్లా చివరిదూత అయిన మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలను సోమవారం పట్టణంలోని ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. నానా దర్గా మసీదులో నమాజ్‌లు నిర్వహించిన అనంతరం మహమ్మద్ ప్రవక్త జీవితం గురించి, ఇస్లాం గురించి మతపెద్దలు వివరించారు. వేడుకలను పురస్కరించుకుని నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌తోపాటు ముస్లింలు, యువత గపట్టణ పురవీధుల గుండా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

క్వారీ పనులు నిలిపేయండి : గ్రామస్తులు

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల పరిధిలోని పాపరెడ్డిపల్లి చెరువు సమీపంలో ఉన్న వేలుప కుండను క్వారీ యజమానులు పెద్ద మొత్తంలో పేల్చడం వల్ల తమ గ్రామాల్లో ఇండ్లకు బీటలు పడుతున్నాయని పలు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 300 ఎకరాలు వంట పొలాలు విచ్ఛిన్నమవుతున్నాయని, ఆ కొండలలోనే గొర్రెలు, మేకలు, పశువులు మేపుకుంటూ జీవనం కొనసాగిస్తున్న తమకు క్వారీ వల్ల జీవనోపాధి కోల్పోతున్నామని నాగినేని చెరువు తండా, నాగినేని చెరువు, వెలగమాకలపల్లి, వెలగమాకలపల్లి తండా, పాపిరెడ్డిపల్లి సంబంధిత గ్రామ ప్రజలు సోమవారం స్థానిక క్వారీ దగ్గర ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఈ కొండ ప్రాంతాల్లో తాము తరతరాలుగా ఆవులు, గొర్రెలు మేకలు మేపుతూ, ఉన్న కొద్దిపాటి భూమిని పంటలు పండిస్తూ జీవనం కొనసాగిస్తున్నామన్నారు. ఈ క్వారీ ఏర్పాటు అనుమతులకు మించి కొండలను తవ్వడం, బోరు యంత్రాలతో పెద్ద పెద్ద రంధ్రాలు చేసి అందులో సంబంధిత పేలుడు పదార్థాలను వేసి పేల్చడం వల్ల గ్రామాల్లో ఇల్లు చీలి బీటలు పారుతున్నాయన్నారు. కొన్ని ఇండ్లు కూలిపోవడం జరిగిందని, వందల ఎకరాల్లో పంట పొలాల్లో దుమ్ము ధూళి పడటం వల్ల పంటలు పండలేని కారణంగా పంట పొలాలు బీడు భూములుగా మారాయన్నారు. ప్రతి ఏడాది అమ్మవారికి గ్రామస్తులందరూ పూజలు నిర్వహిస్తామని, అలాంటి కొండను క్వారీ యజమానులు ఇష్టరాజ్యంగా పేలుస్తున్నారని, తమ నమ్మకాలను వమ్ము చేసేలా క్వారీ యజమానులు ప్రవర్తిస్తున్నారన్నారు. ఈ కొండను పేల్చడాన్ని నిలిపివేయాలని కోరుతూ గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. మంత్రి సవిత పెనుగొండ వైపు నుంచి బెంగళూరు వెళుతుండగా మార్గమధ్యంలో గ్రామస్తులు అడ్డుకొని క్వారీ పనుల వల్ల జరిగే నష్టాలను ఆమెకు తెలియజేస్తూ రాతపూర్వకంగా అర్జీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీవీ ఆంజనేయులు, శంకర్ నాయక్, భీమ్లా నాయక్, కడపల్లి రంగప్ప, నరసింహమూర్తి, మండ్లి హనుమంతు, కడపల్లి రమణ, రాయప్ప, తలారి చలపతి, జనార్ధన్, కడపల్లి నరసింహులు, సోమలా నాయక్, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన మిలాద్ ఉన్ నబీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని మిలాద్ ఉన్ నబీ కమిటీ ఆధ్వర్యంలో ఫారుక్ నేతృత్వంలో అధ్యక్షులు మెహబూబ్ వలి, కార్యదర్శి హైదర్ వలీల మార్గదర్శకంలో మిలాద్ నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి గంధంతో కార్యక్రమాన్ని ప్రారంభి ంచి, ఊరేగింపుగా తిరిగి సోమవారం బైక్ ర్యాలీని ఆసార్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. తదుపరి మక్కా మసీదు నమూనాను పట్టణ పురవీధులలో ఊరేగిస్తూ మహమ్మద్ ప్రవక్త గొప్పతనాన్ని వివరించడం జరిగింది. అనంతరం కమిటీ వారు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోధనలు, సూక్తులు సూచించిన ధార్మిక విషయాలు అందరూ అనుసరించాలని తెలిపారు. రాత్రి మహమ్మద్ ప్రవక్త శిరోజాలను భక్తాదులకు చూపించారు. ఈ కార్యక్రమంలో ముస్తాక్ అహ్మద్, మహబూబ్ బాష, వారి బృందం పాల్గొన్నారు.

మెరుగైన వైద్యమందిస్తే మంచి గుర్తింపు

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రజలకు మంచి వైద్యం అందిస్తే హాస్పిటలకు మంచి గుర్తింపు లభిస్తుందని ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ పుట్టపర్తి రోడ్డులో విజయలక్ష్మి పిల్లల హాస్పిటల్‌ను ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలో వసతులను వారు పరిశీలించారు. చిన్నపిల్లలకు ఉండే వసతులపట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. చిన్నపిల్లలకు వచ్చే ప్రతి వ్యాధికి తగిన నాణ్యమైన వైద్యాన్ని అందించాలని వారు తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులను ప్రేమతో పలకరించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా గోనుగుంట్ల నితిన్ సాయి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్య నారాయణ కుమారుడు గోనుగుంట్ల నితిన్ సాయి పుట్టిన రోజు వేడుకలను పట్టణంలోని ప్రియాంక నగర్‌లో అభిమానులు, నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆఫీసులో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు సాహెబ్బీ, సుజాతమ్మ, ప్రభావతి తోపాటు అరవింద్ రెడ్డి, వీరన్న, చల్లా హరి, బొట్టు శీనా, మల్లాకాలవ రాముడు, రామకృష్ణ, షేక్షావలి, సుబ్బారావు పేట గంగాధర్, ఇమామ్ సాబ్, గంగాధర్, జయశంకర్, ఆదెప్ప సుబ్బరాయుడుతో పాటు 40వ వార్డు నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేటి నుంచి స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం

విశాలాంధ్ర-కొత్తచెరువు: నేటి నుంచి అక్టోబర్ 02 వరకూ స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత పేరుతో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎంపీడీవో బారెన్ సాహెబ్ తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఉదయం 8 గంటలకు హాజరవుతారని ఆయన తెలిపారు. మినిస్ట్రీ ఆఫ్ పంచాయతీ రాజ్ శాఖ వారి ఆదేశముల ప్రకారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 14వ తేదీన కార్యక్రమాన్ని ప్రారంభించామని, 17వ తేదీ వరకు సన్నద్ధత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ర్యాలీ, మారథాన్ రన్, వర్క్ షాపులు తదితర అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఈ నెల 17వ తేదీ నుంచి సంపూర్ణ స్వచ్ఛత కార్యక్రమం కింద అన్ని మున్సిపాల్టీల్లో మరియు అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలను నిర్వహించాలని, అన్ని చోట్లా శ్రమదానం కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.. పలువురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-పుట్టపర్తి : మండలంలోని వీరజిన్నయ్యపల్లి సమీపంలో వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీకొనగా పలువురికి తీవ్ర గాయాలైన ఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు సాయంత్రం 4 గంటల సమయంలో పుట్టపర్తి నుంచి బొలెరో వాహనంలో ట్రాన్స్‌ఫార్మర్లను ఓడీసీ ఓడిసి మండలానికి తరలిస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు. ఘటన జరిగిన వెంటనే పోలీసులకు, స్థానికులు సమాచారం ఇచ్చామన్నారు. ఎస్సై కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు అక్కడికి చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు.. ఈ ప్రమాదంలో డ్రైవర్ అశోక్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందగా, ఒకరి తలకు తీవ్ర గాయాలు అయ్యాయని, ఇద్దరికి స్వల్ప గాయాలు అయినట్లు తెలిపారు. గాయపడిన వ్యక్తులను హుటాహుటిన కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

మిలాద్ ఉన్ నబీ సందర్భంగా నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-పెనుకొండ : మిలాద్ నబీ సందర్భంగా సోమవారం పెనుకొండ పట్టణంలోని కుమ్మర దొడ్డిలో కాజా గరీబ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 150 మంది పేదలకు ఆహారపు నిత్యవసర సరుకుల కిట్లను పంపిణీ చేయడం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపీ సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు పాల్గొని మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా కాజా గరీబ్ నవాజ్ వెల్ఫేర్ సొసైటీ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు చాంద్ బాష తదితరులు పాల్గొన్నారు.

బాలికల వసతి గృహాన్ని పరిశీలించిన మంత్రి

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులో పుట్టపర్తి రోడ్డు నందు అద్దె భవనంలో నిర్వహిస్తున్న బాలికల వసతి గృహాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమం శాఖ మంత్రి సవిత ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. వసతి గృహంలోకి వెళ్లి వంట గదులను, గదులను, బాతు రూములు, పరిశీలించి ఇక్కడ సౌకర్యాలు సక్రమంగా లేవని ఆమె అన్నారు. సెలవు రోజున వార్డెన్ సిబ్బంది లేకపోవడంతో ఉన్న కొద్దిమంది విద్యార్థులతో వారి నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తున్నారా, లేదా అని విద్యార్థులను అడిగి ఆమె తెలుసుకున్నారు. ఇక్కడ సదుపాయాలు సక్రమంగా లేనందున విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పలువురు గ్రామస్తులు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ ఆసుపత్రి వెనుకాల గత 8 ఏళ్ల కిందట నిధులు మంజూరు కావడంతో బిల్డింగు నిర్మిం చారని, అందులో ఇంకా 30 శాతం పనులు జరగాల్సి ఉండగా నిధులు మంజూరు కాకపోవడంతో అది నిర్మానుషంగా మారిపోయిందన్నారు.

// సంక్షిప్త సమాచారం //

రాకింగ్ స్టార్ డాన్స్ అకాడమీ నృత్య ప్రదర్శనలు

విశాలాంధ్ర-ధర్మవరం: తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదులో రవీంద్రభారతిలో ధర్మవరం రాకింగ్ స్టార్ డాన్స్ అకాడమీ నిత్య ప్రదర్శన అందరిని ఎంతగానో ఆకట్టుకుందని డాన్స్ మాస్టర్ అస్లాం తెలిపారు. వారు మాట్లాడుతూ హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో భారత్ ఆర్ట్స్ సంస్థ వారు జాతీయ, అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగిన సందర్భంలో వారి ఆహ్వానం మేరకు ధర్మవరం రాకింగ్ స్టార్స్ డాన్స్ అకాడమీ విద్యార్థులు పాల్గొన్నారు. నృత్య ప్రదర్శనలో నాట్య కళాకారులు పడుతున్న కష్టాలను ఒక మెసేజ్ ఓరియెంటెడ్‌గా చేసిన నృత్యాన్ని అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ నాట్య ప్రదర్శనలో కళ్యాణ్, రాయుడు, తన్మాయ్, వందన, ప్రవీణ్, చరణ్య, గౌతమ్, కావ్య, గీతికా ఈ నాట్య ప్రదర్శనలో పాల్గొన్నారు. నృత్య ప్రదర్శన చేసిన అందరికి రవీంద్ర భారతి వారు శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కాయగూరుల మార్కెట్ వద్ద నున్న పరకాల మఠంలో గరుడ ఐ కేర్ అనంతపురం వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరమును నిర్వహించినట్లు పరకాల మఠం ఇన్చార్జ్ కొండయ్య తెలిపారు. ఈ శిబిరానికి 80 మంది కంటి రోగులను డాక్టర్ మానస వైద్య చికిత్సలను అందిస్తూ కంటివట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు. ప్రకాష్, హరిలు పాల్గొన్నారు.

ఎంజేపీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-పెనుకొండ: స్థానిక మంత్రి కార్యాలయం నందు సోమవారం మహాత్మా జ్యోతిరావు పూలే యూనియన్ ఉద్యోగ సంఘాల నాయకులు బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంజేపీ వారి సర్వీస్ పదోన్నతుల గురించి, పదవి విరమణ వయసు పెంపు గురించిన ఎదుర్కొంటూ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. సానుకూలంగా స్పందించి, త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.

డీఎస్పీగా శివ నారాయణ స్వామి బాధ్యతలు

విశాలాంధ్ర-కదిరి: డీఎస్పీగా శివ నారాయణ స్వామి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలులో ఏసీబీలో డీఎస్పీగా పని చేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చినట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌ను కలిశారు. తాలూకా పరిధిలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలను కాపాడుతామని తెలిపారు.

వృద్ధాశ్రమంలోని వృద్ధులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల శ్రీ సత్య సాయి సేవ సమితి, సమాజ సేవకులు డాక్టర్ వెంకట శివారెడ్డి విజయలక్ష్మి ఆధ్వర్యంలో పీస్ వెల్ఫేర్ సొసైటీ, డాక్టర్ల బృందం డాక్టర్ బొగ్గు సురేష్ డాక్టర్ నేత్ర వైద్య నిపుణుడు, డాక్టర్ ప్రవళిక కంటి వైద్యులు, సుధాకర్ ఆప్టోమెట్రిస్ట్, రాజేష్ ఆప్టోమెట్రిస్ట్, రాము ఆప్టోమెట్రిస్ట్, వారి సహాయ సహకారంతో హిందూపురం పట్టణం సమీపం సేవా మందిరంలో ఉన్న ప్రశాంతి వృద్ధాశ్రమంలో వైద్య శిబిరం నిర్వహించారు. వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు కంటి పరీక్షలు, చెవి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం కంటిలో వేసుకునే డ్రాప్స్, అవసరమైన మందులు అందజేశారు.

వైకుంఠ సమారాధనలో మాజీ ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని దొమ్మరహట్టి మీసేవ వెంకటేష్ తల్లి సుంకమ్మ గత కొద్ది రోజుల కిందట పాము కాటుతో మృతి చెందారు. సోమవారం స్వగృహము నందు వైకుంఠ సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మడకశిర టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుమారుడు వెంకటేష్‌ను ఓదార్చి మనోధైర్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ దాసిరెడ్డి, మండల కార్యదర్శి ఈరన్న, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి బీస్ గురుమూర్తి, క్లస్టర్ ఇంచార్జ్ హెరాట్టేబెట్ట భరత్, నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి. టీఎన్‌టీయూసీ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు బ్యాడిగిరే మూర్తి, ఆర్టీజీఎస్ కో-ఆర్డినేటర్ రామకృష్ణ, దొడ్డేరి ఉమేష్, డీలర్ నారాయణప్ప నాగరాజు, సుంకప్ప పాల్గొన్నారు.

ఘనంగా ఆరోగ్య శాఖ మంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: స్థానిక స్టాండ్ కూడలిలో రాష్ట్ర ఆరోగ్య శాకా మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదిననాన్ని నిర్వహించారు. మండల అధ్యక్షులు సోమల ప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పసుపులేటి వెంకటేష్, ఫణీంద్ర గౌడ్, కొండేటి చంద్రశేఖర్ నాయుడు, మెడికల్ స్టోర్ ప్రసాద్, లక్ష్మి ప్రసాద్, ఇందుకురు బాబు, సోము సంజీవరెడ్డి గుత్తా కేశప్ప షేక్ అనీఫ్, నాగరాజు, దేవేందర్ నాయక్, చిన్న రాములు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో మిలాద్‌ఉన్‌నబీ వేడుకలు

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోలో సోమవారం మిలాద్ ఉన్‌నబీ వేడుకలు ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. అల్లా చివరిదూత మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పట్టణంలో వందలాదిగా ముస్లిం సోదరులు పురవీధులలో జెండా ర్యాలీ నిర్వహించారు. ముత్తు వల్లి, రజక్ సబ్, కార్యదర్శి సీనియర్ పాత్రికేయుడు షబ్బీర్ సాబ్, అక్బర్ సాబ్, గౌస్ పీర్, సలీం, సయ్యద్, అజార్, ఫక్రు జెండాకు పూలమాలలు వేసి మత పెద్దలకు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 17, సెప్టెంబరు 2024

నిర్లక్ష్యం వీడాలి.. కార్మికులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి కార్మికులకు న్యాయం చేయాలని సీపీఐ(ఎం) నాయకులు, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు అన్నారు. సోమవారం కార్మికులు తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి హాజరై సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి ఏచూరి సీతారాం చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 12 రోజులుగా సత్య సాయి, శ్రీరామ రెడ్డి తాగునీటి పథకంలో అరకొర జీతాలతో పని చేస్తున్న కార్మికులు పట్టణ నడిబొడ్డునగల తాహశీల్దార్ కార్యాలయం ముందు పండుగలు, కుటుంబాన్ని వదిలి, అప్పుచేసి శిబిరాన్ని ఏర్పాటు చేసుకుని నిరసన కార్యక్రమం తెలుపుతున్నా, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏ ఒక్కరూ పట్టించుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. దేశవ్యాప్తంగా వ్యాపించిన కరోనా సమయంలో 2500 గ్రామాలకు తాగునీరు అందించిన, కార్మికుల పొట్ట కొట్టడం ప్రభుత్వానికి తగునా అని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రూ.30 కోట్లు విడుదల చేశామని పేపర్ ప్రకటన చేశారని, ఆ శాఖ జిల్లా అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు. జిల్లాలో వందలాది గ్రామాల్లో తాగు నీటి ఎద్దడి నెలకొందని, ప్రజలకు ఇబ్బంది లేకుండా రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు న్యాయం చేసి ప్రజలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి, శ్రీరామ రెడ్డి కార్మికులు సీపీఐ(ఎం), సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు..

కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్

మాట్లాడుతున్న చంద్రశేఖర్

విశాలాంధ్ర-అగళి: బీజేపీతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ అన్నారు. కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు సద్లపల్లి కృష్టప్ప అధ్యక్షతన స్థానిక 13 వ వార్డ్ భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిసాన్ మోర్చ రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్, హిందూపురం అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు వరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మూడేళ్లకోసారి ప్రాథమిక సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంజన్ రెడ్డి, జిల్లా లేబర్ సెల్ కన్వీనర్ లక్ష్మీనారాయణ, మాజీ నగర అధ్యక్షులు శంకర్, లేపాక్షి మండల మాజీ అధ్యక్షులు బద్రి, కిసాన్ మోర్చా అసెంబ్లీ ఇన్చార్జ్ నాగార్జున రెడ్డి, శేఖర్, శ్రీనివాసులు, నాగరాజు, మూర్తి, మంజునాథ్, వెంకటేశు, బూత్ సభ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ వేడుకలు

ఉరవకొండలో జెండా ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

విశాలాంధ్ర-ఉరవకొండ: మిలాద్ ఉన్‌నబీ వేడుకలు ముస్లిం సోదరులు సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. అల్లా చివరిదూత మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పట్టణంలో వేలాదిగా ముస్లింలు పురవీధుల గుండా జెండా ర్యాలీ నిర్వహించారు. టీడీపీ నాయకులు ప్యారం కేశవానంద, వార్డు సభ్యులు రామాంజనేయులు, కౌకుంట్ల రవి, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్, తాజు, అల్లా బకాష్, యూనిస్, వరప్రసాద్, దాదు, నిమ్మల ప్రసాద్, షాహిద్, షేక్ నూర్ తదితరులు స్థానిక టవర్ క్లాక్ సమీపంలో ర్యాలీగా వస్తున్న ముస్లిం సోదరులకు స్వాగతం పలికి జెండాకు పూలమాలలు వేసి మతపెద్దలను సత్కరించారు.

ఆత్మకూరులో మిలాద్ ఉన్ నబీ..

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఆత్మకూరు మండలం కేంద్రంలో సోమవారం మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలు ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలను

బొమ్మనహాల్ మండలంలో ..

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం మిలాద్ ఉన్‌నబీ వేడుకలు ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మండలంలోని గోవిందవాడ, దర్గా హెరాన్నూర్, ఉద్యహాల్, బొమ్మనహాళ్, గోనెహాళ్, ఉంతకల్లు, తదితరగ్రామాల్లోని ముస్లిం సోదరులు మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శ్రీధర గట్ట గ్రామంలో ముస్లిం సోదరులు పురవీధుల గుండ ర్యాలీ నిర్వహించారు. టిడిపి మండల కన్వీనర్ బలరామిరెడ్డి, వైకాపా మండల కన్వీనర్ రామాంజనేయులు ,ఆయా గ్రామాల్లోని సర్పంచులు ,ఎంపీటీసీలు, ముస్లిం సోదరులకు విలాద్ ఉన్ నబి వేడుకలు సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.

మార్మోగిన ప్రవక్త నామస్మరణ ..

విశాలాంధ్ర-గుత్తి: గుత్తి ఆర్ఎస్‌లో సోమవారం మిలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లిం, మైనార్టీలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ముందుగా ముస్లిమ్ సోదరులు మక్కా మదీనా నమూనాలను పట్టణంలోని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినము మిలాద్ ఉన్ నబీ కావడంతో ప్రవక్త నామస్మరణంతో పురవీధులు మారుమ్రోగాయి. యారే తక్బీర్ అల్లాహ్ అక్బర్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం సాయంత్రం ముస్లిం, మైనార్టీ లు పెద్ద సంఖ్యలో ఐక్యమత్యానికి ప్రతీకగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం పట్టణంలో..

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: పట్టణంలో ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నభీ పండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రధాన రహదారుల గుండా వందలాది మంది ముస్లిం సోదరులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కుల పెద్దలు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించు కొనటకు ఇంతమంది ముస్లిం సోదరులు హాజరు కావడం చాలా సంతోషకరమన్నారు. షాదీ మహల్ అధ్యక్షుడు రెహమాన్, రోషన్వలి, షేక్షావలి, ఇషాక్, అస్లాం, అమానుల్లా, షఫీ, వలి, ఈదురు భాష, ముబారక్, నూర్ బాష, ఇస్మాయిల్, మహబూబ్ బాష తదితరులు పాల్గొన్నారు.

గుడిబండలో..

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలో సోమవారం మిలాద్ ఉన్‌నబీ వేడుకలు ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. అల్లా చివరిదూత మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పట్టణంలో వందలాదిగా ముస్లిం సోదరులు పురవీధులలో జెండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్తు వల్లి, రజక్ సబ్, కార్యదర్శి సీనియర్ పాత్రికేయుడు షబ్బీర్ సాబ్, అక్బర్ సాబ్, గౌస్ పీర్, సలీం, సయ్యద్, అజార్, ఫక్రు, తదితరులు జెండాకు పూలమాలలు వేసి మతపెద్దలకు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

గుడిబండలో..

యాడికిలో భారీ ర్యాలీ

విశాలాంధ్ర-యాడికి: ముస్లింలకు అత్యంత పవిత్రమైన ఈద్ఏ మిలాద్ ఉన్ నబీ మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఫజర్ నమాజ్ అనంతరం జామియా మసీదు నుండి మక్కా, మదీనా ప్రతిమలను వాహనంలో ప్రత్యేకంగా అలంకరించి, గంధాన్ని భక్తిశ్రద్ధలతో భక్తులు తలపై ఉంచుకొని గ్రామ పురవీధుల గుండా ప్రవచనాలు చదువుకుంటూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మిలాద్ ఉన్ నబీ విశిష్టతను మత గురువులు ఉమర్ రాజా వివరిస్తూమొహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని ముస్లింలు ఈద్ఏ మిలాద్ ఉన్ నబీగా జరుపుకుంటారు. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం మూడోనెల రబీ అల్ 12వ రోజున ముస్లింలు ఈ పర్వదినాన్ని గుర్తించి వేడుకలు నిర్వహిస్తారు. ఈ ఏడాది సెప్టెంబర్ 15 సాయంత్రం నుంచి ప్రారంభై సోమవారం సాయంత్రానికి ముగుస్తుంది. మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముస్లిం సోదరులు నూతన దుస్తులు ధరించి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినారు. అనంతరం జామియా మసీద్ హజరత్ సికిందర్ హాజీ వలి దర్గాలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మస్జీదులు, దర్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర-కదిరి: విశ్వమానవాళికి అల్లా చివరిదూత అయిన మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలను సోమవారం పట్టణంలోని ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. నానా దర్గా మసీదులో నమాజ్‌లు నిర్వహించిన అనంతరం మహమ్మద్ ప్రవక్త జీవితం గురించి, ఇస్లాం గురించి మతపెద్దలు వివరించారు. వేడుకలను పురస్కరించుకుని నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌తోపాటు ముస్లింలు, యువత గపట్టణ పురవీధుల గుండా మహ్మద్ ప్రవక్త వచనాలతో నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్ళి ఊరేగింపు నిర్వహించారు.

క్వారీ పనులు నిలిపేయండి : గ్రామస్తులు

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల పరిధిలోని పాపరెడ్డి పల్లి చెరువు సమీపంలో ఉన్న వేలుప కుండను క్వారీ యజమానులు పెద్ద మొత్తం లో పేల్చడం వల్ల తమ గ్రామాల్లో ఇండ్లకు బీటలు పడుతు న్నాయని పలు గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 300 ఎకరాలు పంట పొలా లు విచ్ఛిన్నమవుతున్నాయని, ఆ కొండలలోనే గొర్రె లు, మేకలు, పశువులు మేపుకుంటూ జీవనం కొనసాగిస్తున్న తమకు క్వారీ వల్ల జీవనోపాధి కోల్పోతున్నామని నాగినేని చెరువు తండా, నాగినేని చెరువు, వెలగమాకలపల్లి, వెలగమాకలపల్లి తండా, పాపిరెడ్డి పల్లి సంబంధిత గ్రామ ప్రజలు సోమవారం స్థానిక క్వారీ దగ్గర ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఈ కొండ ప్రాంతాల్లో తాము తరతరాలుగా ఆవులు, గొర్రెలు మేకలు మేపుతూ, ఉన్న కొద్దిపాటి భూమిని పంటలు పండి స్తూ జీవనం కొనసాగిస్తున్నా మన్నారు. ఈ క్వారీ ఏర్పాటు అనుమతులకు మించి కొండలను తవ్వడం, బోరు యంత్రాలతో పెద్ద పెద్ద రంధ్రాలు చేసి అందులో సంబంధిత పేలుడు పదార్థాలను వేసి పేల్చడం వల్ల గ్రామాల్లో ఇల్లు చీలి బీటలు పారుతు న్నాయన్నారు. కొన్ని ఇండ్లు కూలిపోవడం జరిగిం దని, వందల ఎకరాల్లో పంట పొలాల్లో దుమ్ము ధూళి పడటం వల్ల వంటలు పండలేని కారణంగా పంట పొలాలు బీడు భూములుగా మారాయన్నారు. ప్రతి ఏడాది అమ్మవారికి గ్రామస్తులందరూ పూజలు నిర్వహిస్తామని, అలాంటి కొండను క్వారీ యజమానులు ఇష్టరాజ్యంగా పేలు స్తున్నారని, తమ నమ్మకాలను వమ్ము చేసేలా క్వారీ యజమానులు ప్రవర్తిస్తున్నారన్నారు. ఈ కొండను పేల్చడాన్ని నిలిపివేయాలని కోరుతూ గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. మంత్రి సవిత పెనుగొండ వైపు నుంచి బెంగళూరు వెళుతుండగా మార్గమధ్యంలో గ్రామస్తులు అడ్డుకొని క్వారీ పనుల వల్ల జరిగే నష్టాలను ఆమెకు తెలియజేస్తూ రాతపూర్వకంగా అర్జీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీవీ ఆంజనేయులు, శంకర్ నాయక్, భీమ్లా నాయక్, కడపల్లి రంగప్ప, నరసింహమూర్తి, మండ్లి హనుమంతు, కడపల్లి రమణ, రాయప్ప, తలారి చలపతి, జనార్ధన్, కడపల్లి నరసింహులు, సోమలా నాయక్, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం సహాయ సహకారాలు అందించండి..

జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

వరద బాధితుల కోసం భిక్షాటన చేస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-కదిరి : విజయవాడ వరద బాధితులకు సహాయ సహకారాలు అందించాలని సత్యసాయి జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ కోరారు. సోమవారం సీపీఐ, ఏఐటీయూసీ నాయకుల ఆధ్వర్యంలో వరదలతో నష్టపోయిన బాధితులకు సహాయం అందించడం కోసం సీపీఐ, ఏఐటీయూసీ పట్టణ సమితుల ఆధ్వర్యంలో కదిరి పట్టణంలోని వేమారెడ్డి కూడలి అంబేద్కర్ కూడలి మీదుగా ర్యాలీ నిర్వహించి, భిక్షాటన కార్యక్రమం చేపట్టారు. బిక్షాటనలో వచ్చిన మొత్తాన్ని విజయవాడ వరద బాధితులకు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ఎస్కే లియాఖత్ అలీ, ఏఐటీయూసీ అధ్యక్షులు మధు నాయక్, మహిళా నాయకురాళ్లు కళావతి, భవాని, హరిత, శోభ పాల్గొన్నారు.

సంకారపు జయశ్రీ దంపతులు రూ. రెండు లక్షలు విరాళం

విశాలాంధ్ర-ధర్మవరం: ఇటీవల కొన్ని రోజుల కిందట తీవ్ర దశలో వరదలు వచ్చి విజయవాడ వాసులను ఎన్నో ఇబ్బందులకు గురిచేసింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పలువురు ప్రముఖులు, వ్యాపారస్తులు, ప్రజలు తమదైన శైలిలో రాష్ట్ర ప్రభుత్వానికి చేయూతనిస్తున్నారు. ఇందులో భాగంగానే జాతీయ చేనేత నాయకురాలు సంకారపు జయశ్రీ, భర్త రిటైర్డ్ జిల్లా అంధత్వ నివారణ అధికారి నరసింహులు దంపతులు ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు రూ.2 లక్షలు విలువ చేసే చెక్కును అందజేశారు. అనంతరం దంపతులు మాట్లాడుతూ గ్రీన్‌కో అండ్ కంపెనీ ద్వారా ఇటీవలే రూ.5 కోట్లు విలువచేసే చెక్కును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అందజేయడం జరిగిందని తెలిపారు.

నిరుపేదలకు దూరమైన 108 వాహనం

విశాలాంధ్ర-గుడిబండ : మండలంలోని గ్రామాల ప్రజలు అత్యవసర సేవల కోసం 108 వాహనం అందుబాటులో లేక ప్రైవేట్ వాహనాలకు డబ్బులు చెల్లించలేక తీవ్ర అవస్థలు పడు తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడాల్సిన 108 వాహనం మూలన పడింది. 108 వాహనాన్ని పట్టించుకునే ఆరోగ్య సిబ్బంది కరువయ్యారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు చొరవ తీసుకొని 108 వాహనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు.